క్లుప్తంగా

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

నందికొట్కూరు రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొణిదేల గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి ప్రతి ఒక్కరికి అండగా నిలిచారని తెలిపారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహకారంతో మండంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రవియాదవ్, సింగిల్ విండో చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్ పబ్బతి రవి, జేసీఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, ఎంపీటీసీ చందమాల సురేష్ పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించండి



చెరుకుచెర్లలో కుల గణన సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ గంగావతి

మిడుతూరు: బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎంపీడీఓ గంగావతి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం, బీసీ కాలనీ, చెరుకుచెర్ల గ్రామంలో కుల గణన సర్వేను తనిఖీ చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం సక్రమంగా అందిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షఫి అహమ్మద్, అంగన్‌వాడీ వర్కర్లు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

మదార్‌స్వామి హుండీ ఆదాయం రూ. 2.36 లక్షలు

మహానంది: నందిపల్లె గ్రామంలోని మహిమాన్వితమైన మదార్‌స్వామి దర్గాలో హుండీ కానుకలను బుధవారం లెక్కించారు. గ్రామ పెద్దలు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన హుండీ కానుకల లెక్కింపులో రూ.2,36,354 ఆదాయం వచ్చింది. నగదుతో పాటు మూడు వెండి గొడుగులు, రెండు వెండి, ఆరు ఇత్తడి గుర్రాలను భక్తులు స్వామివారికి సమర్పించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఎనిమిది నెలలకు ఈ మేరకు ఆదాయం వచ్చినట్లు వివరించారు.

విద్యార్థులు ఉన్నత ఆశయాలతో చదవాలి



మాట్లాడుతున్న జెన్‌కో సీఈ కాంతారావు

శ్రీశైలంప్రాజెక్ట్: విద్యార్థులు ఉన్నత ఆశయాలతో విద్యను అభ్యసించాలని, తమకు లభించిన స్థాయిలో సమాజానికి సేవ చేయాలని ఏపీజెన్‌కో చీఫ్ ఇంజినీర్ కాంతారావు అన్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఫేర్‌వెల్ డే కార్యక్రమం నిర్వహించారు. జూనియర్ ఇంటర్ విద్యార్థులు సీనియర్ ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలుగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీజెన్‌కో చీఫ్ ఇంజినీర్ హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, జెన్‌కో ఈఈ సుధాకర్ పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

మహానంది: ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ శివ నాగజ్యోతి సూచించారు. ఈ మేరకు అన్ని గ్రామ పంచాయతీల సెక్రటరీలకు బుధవారం ఆదేశాలు పంపించారు. ఆమె మాట్లాడుతూ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు ఆదేశించారన్నారు. అలాగే కులగణన సర్వే తక్కువగా ఉన్న సచివాలయ పరిధిలో వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట



ప్రమాణ స్వీకారం చేస్తున్న మహేశ్వరరెడ్డి

నందికొట్కూరు: రైతుల సంక్షేమానికి సీఎం వైఎస్ జగనన్న ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి , మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని సహకార కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్‌గా మహేశ్వరరెడ్డి, డైరెక్టర్లుగా బిజినవేముల సవారయ్య, నాగటూరు మధు ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో సొసైటీ సీఈఓ రబ్బాని ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో బిజినవేముల సర్పంచ్ రవియాదవ్, నాయకులు పబ్బతి రవికుమార్, మాజీ సింగిల్ విండో చైర్మన్లు సగినేల హుసేనయ్య, లక్ష్మీకాంతారెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను మరోమారు ఆశీర్వదించండి





జంగాలపేట, కాసానగర్ కాలనీల్లో సిద్ధార్థరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులు

- ఏపీ శాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధార్థరెడ్డి
- జూపాడుబంగ్లాలో 250 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక

జూపాడుబంగ్లా: ప్రజానాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఏపీ శాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ప్రజలను కోరారు. బుధవారం మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో వైఎస్సార్‌సీపీ జిల్లా జాయింట్ సెక్రెటరీ సూదిరెడ్డి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జంగాలపేట, కాసానగర్, సిద్దేశ్వరంపేట, నీలిపల్లెపేట కాలనీలకు చెందిన 250 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. పార్టీ తీర్థం పుచ్చుకున్న వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పైసా ఖర్చులేకుండా పార్టీలకు అతీతంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీ చేరుతున్నట్లు తెలిపారు.

పెత్తందార్లను ఓటుతో తరిమికొట్టాలి

కాసానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిద్ధార్థరెడ్డి, దారా సుధీర్ మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే ఎన్నికలు పేదవారికి పెత్తందారులైన దోపిడీ దారులకు మధ్య జరగనున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో పేదవారు ఫ్యాన్‌గుర్తుపై ఓటువేసి పెత్తందార్లను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక సచివాలయ, వలంటీరు వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రజలకు ఇంటివద్దకే పైసా ఖర్చులేకుండా ఎలాంటి సిఫారసు లేకుండా ఇంటివద్దకే సంక్షేమ పథకాలిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలకు పైసలిచ్చిన వారికి, పచ్చబొక్కాలేసుకున్నవారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందేవన్నారు. ఒకరిని ఒకరు తిట్టుకొన్న వారు, ఒకరిపైన ఒకరు హత్యాకేసులు పెట్టుకొన్న వారు నేడు ఒకే పార్టీ గొడుగు కిందకు చేరి ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని విమర్శించారు. బాబుషూరిటీ-బాబుగ్యారెంటీ అంటూ కొంతమంది టీడీపీ నాయకులు ఓట్లు దండుకోవటానికి ఇళ్లవద్దకు వస్తారని, వారి మాటలు నమ్మి ఏమాత్రం మోసపోవద్దని సూచించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన వారు..

మండలకేంద్రమైన జూపాడుబంగ్లాలోని జంగాలపేటలో మోతె రాముడు, ఇప్పె శేఖర్, ఇప్పె పుల్లయ్య, ఇప్పె మహేష్, పరిగ సురేష్, మోతె తిక్కస్వామి, పరిగ ఈశ్వరయ్య, మోతె ఈశ్వరయ్యలతో పాటు మరో 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నాయి. కాసానగర్‌లో వెంకటస్వామి, అంకన్న, చిన్నమల్లయ్య, త్యాగరాజు, స్వాములు, సాలన్న, చిన్నసుబ్బయ్య, తిక్కస్వామిలతో పాటు 100 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. సిద్దేశ్వరం పేటలో వాటర్‌ప్లాంటు రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంటు నరసింహ, చిన్నబిచ్చన్న, మధు, శివ, తెలుగు కృష్ణ, సత్యనారాయణ, రాముడు, లక్ష్మన్నలతో పాటు 50 కుటుంబాలు పార్టీలో చేరాయి. నీలిపల్లెపేటలో సుధాకర్, వెంకటస్వామి, భాస్కర్‌లతో పాటు 50 మంది పార్టీ కండువా కప్పుకొని సిద్ధార్థరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కోసిక తిరుమలేశ్వరరెడ్డి, తరుణ్‌రెడ్డి, పీఎం నాగిరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మందడి సతీష్‌రెడ్డి, పోచా హేమశేఖర్‌రెడ్డి, దొడ్డాసుధాకర్, చెన్నారెడ్డి, తరిగోపుల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలసికట్టుగా ఆలయాభివృద్ధికి కృషి చేద్దాం

కొత్తపల్లి: అందరూ కలసికట్టుగా కొలనుభారతిదేవి అమ్మవారి క్షేత్రాభివృద్ధికి కృషి చేద్దామని ఏపీ శాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కొలనుభారతి దేవి అమ్మవారి ఆలయ ప్రాంగణలో నూతన పాలక మండలి చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా క్షేత్రానికి చేరుకున్న ఆయనకు ఆలయ పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అదేవిధంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాలకమండలి చైర్మన్‌గా బోయ వెంకట నాయుడు, సభ్యులుగా వై.వెంకటేష్, పుల్యాల చంద్రకళావతమ్మ, మలిరెడ్డి సునీత, జీ.మణికంఠేష్, సోమల రామిరెడ్డి, నేనవత్ శివమ్మబాయిలచే ఆలయ ఈఓ మోహన్, నంద్యాల దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శశికుమార్‌ల ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయించారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలక మండలి చైర్మన్, సభ్యులు

నిధుల మంజూరుకు కృషి

బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ నూతన పాలక మండలిగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ ఆలయ సిబ్బంది, పురోహితులతో కలసి ఆలయాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆలయ నిర్మాణం మధ్యలో నిలిచిపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, దేవదాయ శాఖ వారు ఆలయ నిర్మాణానికి మరలా రూ.1.20 కోట్ల వ్యయంతో ప్రణాళికలు రూపొందించారని, ఆ మొత్తం మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలోనే ఏకైక సరస్వతి క్షేత్రం కనుక ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అన్నారు. నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆలయ పురోహితులు, ఈఓ, సిద్ధార్థరెడ్డిని పూలమాలలు, దుశ్శాలువలతో సన్మానించారు. అనంతరం కొలనుభారతి క్షేత్రం వద్ద ఆడుదాం ఆంధ్రా వాలీబాల్ పోటీల్లో నియోజకవర్గ స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన దుద్యాల టీమ్‌ను అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్, వైస్ ఎంపీపీ సింగారం వెంకట రమణ(రంగ), సచివాలయాల మండల కన్వీనర్ నాగలక్ష్మీరెడ్డి, సర్పంచులు చంద్రశేఖర్ యాదవ్, బాల ఎల్లయ్య, ఎంపీటీసీలు శివన్న, బాలరాజు, సోమల స్రవంతి, వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ నాగ ఎల్లయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తాం

కొత్తపల్లి: మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సమయానికి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని తహసీల్దార్ తిరుపతయ్య అన్నారు. మండలంలోని జానాలగూడెం, బలపాలతిప్ప, కపిలేశ్వరం, మాడుగుల, ఎర్రమఠం, ముసలిమడుగు, గుమ్మడాపురం, సింగరాజుపల్లె, శివపురం గ్రామాల పోలింగ్ కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఏఏ సమస్యలు ఉన్నాయి, కేంద్రాలలో పోలింగ్ సమయానికి ఏఏ వసతులు కల్పించాలన్న విషయాలపై వీఆర్వోలతో ఆరా తీశారు. వీఆర్వోలు మౌలాలి, బాబుమియా, వేణుగోపాల్, రామసుబ్బయ్య, నరసింహ తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నందికొట్కూరు రూరల్ : మండలంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ దామోదర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని బీఎల్వోలను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతుల గురించి ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తాం

మహానంది: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని మహానంది తహసీల్దార్ బి.రామచంద్రుడు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్లను బుధవారం తనిఖీ చేశారు. విద్యుత్, తాగునీరు ఇతర మౌలిక వసతులు అన్ని ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఆర్ఐ సురేంద్రనాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

శుభ్రతతోనే వ్యాధులు దూరం

నందికొట్కూరు రూరల్ : పరిశుభ్రతను పాటించడం ద్వారా వ్యాధులను ధూరం చేసుకోవచ్చని బ్రాహ్మణకొట్కూరు పీహెచ్‌సీ వైద్యురాలు తుల సీరాణి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, ఎంపీడీఓ నరేష్‌కృష్ణ తో కలిసి 9న నులిపురుగు నివారణ దినోత్సవానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఎంఈవో షైజున్నిసా, ఈవోఆర్డీ సంజన్న తదితరులు పాల్గొన్నారు.

మహానంది: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహించాలని బండిఆత్మకూరు ఎంపీడీఓ విజయరావు సూచించారు. బండిఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో పోస్టర్లను విడుదల చేశారు.

మల్లన్నసేవలో బిహార్ ఎమ్మెల్యేలు



ఆలయం వెలుపుల బిహార్ ఎమ్మెల్యేలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లను బిహార్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల బృందం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. బుధవారం బిహార్ రాష్ట్ర ఎమ్మెల్యేలు 22 మంది మల్లన్న దర్శనార్థం వచ్చారు. వీరికి ఆలయ రాజగోపురం వద్ద ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

నిర్మాణాలు నాణ్యతగా చేపట్టాలి



సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఉప సర్పంచు జీవన్‌కుమార్‌రెడ్డి

పాములపాడు: సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఉప సర్పంచు జీవన్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పెద్ద బావి వీధిలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సంవత్సరాల తరబడి అధ్వానంగా ఉన్న రహదారికి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి గ్రామాల్లో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని చెప్పారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు సుమారు రూ.4.50లక్షలతో, 135 మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సత్యమయ్య, వెంగళరెడ్డి, రాజశేఖర్, గుత్తేదారు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వలసలు వెళ్లకుండా పనులు కల్పించాలి

ఆత్మకూరు: మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించాల్సిన అవసరం ఉందని ఏపీడీ అన్వరాబేగం, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం పలుగ్రామాల్లో కూలీలకు పనులు లేకపోతే వలసలు వెళ్లే అవకాశం ఉందన్నారు. ప్రతి కూలీకి నిబంధనల ప్రకారం పనులు కల్పించాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది వెంటనే పనులు గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలుగ్రామాలలో పనులు కల్పిస్తున్నారని, మిగతా గ్రామాలలో పనులు చూపాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ నాగమ్మ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పనులు కల్పించాలి

కొత్తపల్లి: గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలకు పనుల కల్పించేందుకు సిబ్బంది కృషి చేయాలని ఎంపీడీఓ జవహర్ బాబు అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏపీఓ రేష్మ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వేల్పనూరులో పోలీసుల 'పల్లెనిద్ర'

వెలుగోడు: ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతమైన వేల్పనూరు గ్రామంలో పోలీసులు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని అంకాలమ్మ ఆలయ ప్రాంగణంలో బుధవారం రాత్రి ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ నాగభూషణం, ఎస్ఐ భూపాలుడు గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఘర్షణలకు తావివ్వకుండా గ్రామ పెద్దలు చొరవ చూపాలని కోరారు. కక్షలు, గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు.

నాటుసారా విక్రయిస్తే కేసులు

నందికొట్కూరు: నాటుసారా విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని టౌన్ సీఐ ప్రకాష్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని నీలిషికారిపేటలో నాటుసారా విక్రయాలపై పోలీసులు దాడులు నిర్వహించి షికారి జోహరా వద్ద 20 లీటర్లు సారా స్వాధీనం చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధిపొంది నాటుసారాయి తయారుకు స్వస్తి పలకాలని చెప్పారు. పద్ధతులు మార్చుకోకపోతే పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు.

అక్రమ మద్యం పట్టివేత

మిడుతూరు: మండల కేంద్రంలో అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ జగన్‌మోహన్ బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తెలంగాణ నుంచి అక్రమంగా మద్యం తీసుకువస్తుండగా పట్టుకుని 25 బాటిళ్లను స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

మహానంది: గాజులపల్లె సమీపంలోని బుచ్చమ్మ తోపు గ్రామం వద్ద నాటు సారా విక్రయిస్తున్న గోవిందును అరెస్టు చేసి, 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు మహానంది ఎస్సై నాగేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం పోలీసులు గ్రామంలో దాడులు చేసి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకోవడంతో పాటు నాటు సారా బట్టీని ధ్వంసం చేసి, వెయ్యి లీటర్ల నాటుసారా ఊటను నిర్వీర్యం చేశామన్నారు. గోవిందును అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని చెప్పారు.

నీటి సమస్య పరిష్కారం

మిడుతూరు: మండల పరిధిలోని నాగలూటి గ్రామంలో నీటి సమస్య తలెత్తడంతో గ్రామంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహకారంతో నూతన బోర్ వేయించినట్లు గ్రామ సర్పంచ్ తమిదల ఉషారాణి, సహకార సొసైటీ అధ్యక్షుడు నాగతులసిరెడ్డి తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య తలెత్తడంతో ఎంపీ, ఏపీ శాప్ చైర్మన్‌ల సహకారంతో నూతన బోరు తవ్వించడంతో 3 ఇంచుల నీరు పడినట్లు తెలిపారు. ఎంపీ, శాప్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పట్టణ అభివృద్ధే ధ్యేయం



భూమిపూజ చేస్తున్న చైర్మన్ సుధాకర్‌రెడ్డి

నందికొట్కూరు: పట్టణ అభివృద్ధే ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 10వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో సీసీ రోడ్లకు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ. 16 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చింత శ్రీనివాసులు, వీఆర్ శ్రీనివాసులు, చక్రపాణి, బ్రహ్మయ్యా ఆచారి తదితరులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా తహసీల్దార్‌గా బాబు రాజేంద్రప్రసాద్



జూపాడుబంగ్లా: మండల తహసీల్దార్‌గా కె.బాబురాజేంద్రప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన చిత్తూరు జిల్లా గుడిపల మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న పుల్లయ్యయాదవ్ తన రెండేళ్ల శిక్షణ కాలం పూర్తికావటంతో ఆయన తన మాతృసంస్థ సీసీఎల్ఏ కు బదిలీ అయ్యారు.

భక్తులకు అటవీశాఖ నుంచి అడ్డంకులు తొలగించండి

- అసెంబ్లీలో శ్రీశైలం భక్తుల సమస్యలపై మాట్లాడిన ఎమ్మెల్యే శిల్పా



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల క్షేత్రంలో త్వరలో జరగనున్న మహాశివరాత్రి, ఉగాది మహోత్సవాలను పురస్కరించుకుని వందలాది కిలోమీటర్ల నుంచి పాదయాత్రగా భక్తులు తరలివస్తారని, వారికి అటవీశాఖ నుంచి అడ్డంకులు తొలగించాలని అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు. బుధవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ.. శ్రీశైలం నియోజకవర్గంలో శివాలయాలు ఎక్కువగా ఉన్నాయని, ముఖ్యంగా శ్రీశైలంలో వెలసిన శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు రోజు రోజుకు భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. మహాశివరాత్రి, ఉగాది మహోత్సవాల్లో అటవీమార్గంలో కాలినడకన భక్తులు తరలి వచ్చేందుకు అసక్తి చూపుతారన్నారు. అయితే కాలినడక వచ్చే భక్తులకు అటవీమార్గంలో తాగునీటి వసతి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలంటే అటవీశాఖ నుంచి అడ్డంకులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఉత్సవాల సమయంలో అటవీమార్గంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు, అన్నదాతలు భక్తులకు భోజన సదుపాయం కల్పించే విధంగా అటవీశాఖ అధికారులు సహకరించాలని కోరారు. అలాగే అటవీప్రాంతంలో చెంచులు తినుబండారాలు విక్రయించుకునే అవకాశం కల్పించాలన్నారు.

ఇష్టకామేశ్వరి దర్శనానికి టికెట్ల పరిమితి పెంచాలి

శ్రీశైలం సమీపంలో నెలకొన్న ఇష్టకామేశ్వరి దేవి ఆలయానికి పరిమితంగా టికెట్లు ఇస్తున్నారని, సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకుని రోజుకు 400 నుంచి 500 టికెట్లు ఇవ్వాలని కోరారు. అలాగే గండ్లబ్రహ్మేశ్వరం, రుద్రకోడూరు క్షేత్రాలు కూడా అటవీప్రాంతంలో ఉండడంతో అటవీశాఖ నుంచి అడ్డంకులు ఎదురవుతున్నాయన్నారు. నియోజకవర్గంలో అటవీ జంతువుల వల్ల పంటలు నష్టపోతున్నాయని, వారికి నష్టపరిహారాన్ని కూడా అటవీశాఖ సకాలంలో చెల్లించడం లేదని చెప్పారు. మహానందిలో ఆర్వోఫ్ఆర్ పట్టాలు ఇచ్చామని, అక్కడ నీటి బోరు వేసుకోవడానికి కూడా అటవీశాఖ అధికారులు అడ్డుచెబుతున్నారని, ఆయా సమస్యలను పరిష్కరించాలని సభాముఖంగా కోరారు.

వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించండి



ఘణపురంలో వ్యవసాయ కూలీలతో ముచ్చటిస్తున్న డాక్టర్ సుధీర్

పగిడ్యాల: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఎం,ఎన్. ఘణపురం, సంకిరేణిపల్లె, నెహ్రూనగర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. గ్రామాలకు వెళ్లిన డాక్టర్ సుధీర్‌కు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి అభిమానంను చాటుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసే నవరత్నాలు దేశానికే ఆదర్శమన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని మౌలిక సదుపాయాల కల్పనకు లక్షలాది నిధులను మంజూరు చేసి, అభివృద్ధి చేయడం చరిత్రాత్మకమని, దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. అనంతరం గ్రామ సచివాలయంను సందర్శించి ప్రజలకు అందించే సేవలపై విస్తృత ప్రచారం చేయాలని సిబ్బందిని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని, తూర్పు ప్రాతకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందిస్తున్న సేవలపై వైద్యాధికారి డాక్టర్ కృష్ణమూర్తిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ప్రతాపరెడ్డి, పెరుమాళ్ల శేషన్న, ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రియాంక, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ రమేష్‌నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ వెలకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఎల్లన్న, నాగమల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

చెన్నైలో స్వామి,అమ్మవార్ల కల్యాణం

శ్రీశైలంటెంపుల్: హిందూ ధర్మప్రచారంలో భాగంగా చెన్నైలో శ్రీశైల దేవస్థాన ధర్మప్రచార రథం ద్వారా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం రాత్రి చెన్నై, మాధవరంలోని కైలాసనాథర్ కోవెల్‌లో భ్రమరాంబామల్లికార్జున స్వామివార్ల కల్యాణోత్సవం నిర్వహించారు. కల్యాణోత్సవంలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ కల్యాణోత్సవ సంకల్పాన్ని పఠించారు. స్వామి,అమ్మవార్లను వస్త్రాలు సమర్పించి బాసికధారణ చేశారు. అనంతరం గౌరీపూజ జరిపించి స్వామిఅమ్మవార్ల కల్యాణ తంతు జరిపించారు. భక్తులకు తీర్థప్రసాదాలను, ఆశీర్వచనాన్ని అందించారు.



చెన్నైలో స్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం →

మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్ల పరిశీలన

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో మార్చి 1 నుంచి 11వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం పుష్కరిణి, సిద్ధరామప్ప కొలను మెట్లమార్గం, డార్మెంటరీలు, బస్టాండ్ ప్రాంతం, బసవవనం తదితర ప్రదేశాలను దేవస్థాన ఈఓ డి.పెద్దిరాజు పరిశీలించారు. సంబంధింత అధికారులు పలుసూచనలు చేశారు. పుష్కరిణి వద్ద తగినంత స్థాయిలో విద్యుద్దీపాలను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రాంగాణంలో భక్తులు కూర్చునేందుకు వీలుగా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరిణి సమీపంలో తాత్కాలిక కల్యాణకట్టను ఏర్పాటు చేయాలన్నారు. సిద్ధరామప్ప మెట్ల మార్గానికి తగు మరమ్మత్తులు చేయాలని, పుష్కరిణి ప్రాంగాణంలో వీలైనచోట్ల ల్యాండ్‌స్కేపింగ్ పనులు చేపట్టాలని సూచించారు. ఈఈలు వి.రామకృష్ణ, మురళీధర్‌రెడ్డి, ఏఈఓ మల్లికార్జునరెడ్డి, పీఆర్వో టీ.శ్రీనివాసరావు, డీఈఈ చంద్రశేఖరశాస్త్రి, పర్యవేక్షకులు అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

శివమహత్యంపై ప్రవచనం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆలయ దక్షిణమాఢవీధిలోని నిత్యకళావేదికపై శివ మహత్యంపై ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శివరాత్రి మహిమ, శివరాత్రి వ్రతాచరణ, శివరాత్రి వ్రత విధానం, చేసుకునే విధానం, విభూతి మహిమపై జిల్లెళ్ళమూడికి చెందిన వి.గణేష్ ప్రవచనాన్ని వినిపించారు.

చెంచుగిరిజనులకు గ్రూప్-1లో ఉచిత శిక్షణ

శ్రీశైలంప్రాజెక్ట్: గ్రూప్-1 పోటీ పరీక్షలను రాయబోతున్న చెంచుగిరిజనులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్.బి.రవీంద్రారెడ్డి బుధవారం తెలిపారు. శ్రీశైలం ఐటీడీఏ పరిధిలోని నంద్యాల, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో నివసిస్తున్న, గ్రూప్-1 పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న చెంచుగిరిజన అభ్యర్థులు అర్హులన్నారు. అభ్యర్థులు బయోడేటా ఫారంతో పాటు గ్రూప్-1 రిజిస్ట్రేషన్ ఫారం, ఆధార్‌కార్డ్, కులధ్రువీకరణ పత్రాలు జిరాక్స్ జతచేసి ప్రాజెక్ట్ అధికారి, శ్రీశైలం ఐటీడీఏ, శ్రీశైలం కార్యాలయానికి పంపాలన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం



శిబిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్

ఆత్మకూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని మున్సిపల్ చైర్ పర్సన్ ఆసియా మారుఫ్ అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, డాక్టర్ సాదియా పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీశైలంప్రాజెక్ట్: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెలోకి వెళ్తామని ఏపీ నాన్‌గెజిటెడ్-గెజిటెడ్ అసోషియేషన్ అధ్యక్షుడు దాసరి మల్లికార్జున అన్నారు. శ్రీశైలంప్రాజెక్ట్ సూపరింటెండెంట్ ఇంజినీర్ కార్యాలయం వద్ద ఉద్యోగులు ఆందోళన చేపట్టారు.